
# ఆత్మాభిమానం

## డా॥ కె.వి.గోవిందరావు



**ఆఫీసుకు సెలవు రోజు. స్నానం చేశాక చలవబట్టలు వేసుకొని హాల్లోకి వచ్చాను కాఫీ కోసం. ఇల్లంతా బావురుమంటున్నది.** గాలికి గాజు గ్లాసులో తొణికిసలాడుతున్న వేడి కాఫీ, బీరువాల నిండా మూలుగుతున్న పుస్తకాలు నా ఎడారి జీవితానికి అందాన్ని జతచేర్చాయి. జీవితంలో ఇహ ముందే మార్పు తలవని తలంపుగా తారసిల్లుతుందోగాని, ఇప్పట్లో నా జీవితానికి ఒకటే కోణం. కోమలమైన వృక్షానికి పూలు పూసి గాలికి వూగే కాలం దాటిపో వచ్చిందని కూడా నీలి ఛాయల్లో గమనించాను. బ్రహ్మచారిగా జీవితాన్ని అదుపులో పెట్టడానికి ఆరాటపడే అర్ధాంగి, ఇల్లంతా గంతులు వేసే పసి పాప లేని జీవితం కొన్నాళ్లకైనా నిరాశకు నివాసస్థలమౌతుందని నన్నెవరో తట్టి చెప్పినట్లయింది.

దీర్ఘమైన ఆలోచనల నుంచి తప్పుకుంటూ, వెచ్చని కాఫీ చప్పరించి తాగుతున్నాను. వెంకటేశం తెర త్రోసుకుని వచ్చి చేతులు కట్టుకుని చెప్పాడు – "తమ కోసం ఎవరో చాలా సేపటి నుంచి వేచి వున్నారు. మీతో ఏదో ఉద్యోగ విషయం మాట్లాడాలట." వణుకుతున్న జవాను చేతుల్లోంచి చీటీ తీసుకుని చూశాను. నాకు పట్టలేనంత నవ్వొచ్చింది. మనిషిని పిలిచి మాట్లాడకుండానే విషయం తెలిసిపోయింది.

ఉద్యోగం విషయం ఎప్పుడు, ఎక్కడ మాట్లాడాలో కూడా తెలియకుండా ఉద్యోగ అన్వేషణలో వున్నాడు. వెంకటేశానికి చీటీ ఇస్తూ చెప్పాను– "ఉద్యోగం కావలిస్తే ఆఫీసుకు వచ్చి దరఖాస్తు చేయమను. అవసరమైతే అక్కడ నన్ను నా గదిలో చూడమను..." వెంకటేశ్ తలూపి వెళ్లిపోయాడు.

చదవాలని తీసుకున్న పేపరు తెరవకుండానే పట్టుకొని క్రితం రాత్రి కురిసిన వర్షపు బొట్లు ముత్యాల్లా అతుక్కున్న కిటికీ సువ్వల్లోంచి వీధిలోకి చూస్తున్నాను. ఎవరో ముసలతను వంకర కర్ర ఊతంతో మా గేటులోంచి మెల్లిగా వెళ్తున్నాడు. ఎవరతను? ఎవరో కాదు, ఇంతకు ముందు ఉద్యోగం కోసం చీటీ పంపిన అభాగ్యుడై ఉండాలి.

దాదాపు అరవయ్యేళ్ల వయసుంటుంది. ఎర్రగా, బక్కపల్చగా, వెండి పూత వేసినట్లు కనిపించే బట్టతలతో నల్లని మేఘాల్లో ప్రత్యక్షమయ్యే మెరుపులాగున్నాడు. నిర్మలంగా దూరాన్ని చీల్చుకుంటూ నిస్పృహను మరుగు పరుచుకుని దాటి పోతున్నాడు.

ఎందుకో నా హృదయంలో ఒక చిన్న భావన కెరటంలా మెదిలి స్పందింపజేసింది. జాలితో నిండిపోయింది. నేను ఊహించినట్లు అతనొక లాల్చీ, పైజామా తొడుక్కుని ఉద్యోగాల వేట చేస్తున్న యువకుడు కాదు. వెంకటేశాన్ని పిలిచి ఆ ముసలాయనను పిలవమని చెప్పాను.

ఆ ముదుసలి పెదిమల మీద ప్రత్యక్షమైన

చిరునవ్వుతో నా గదిలోకి వచ్చి నమస్కరించి నిలుచున్నాడు. కుర్చీ చూపి సౌంజ్ఞ చేశాను. చేతులు నలుపుకుంటూ కూర్చుని అన్నాడు- "మీ పని తొందర్లో వచ్చి బాధించాను. క్షమించాలి". అతని గొంతుకలో నమ్రత, హృదయంలో మార్దవం పొంగి పొర్లాయి. మరు క్షణంలో నా హృదయం ఆఫీసులో ఖాళీగా వున్న ముఖ్యమైన సెక్షనుకు ఆ ముసలాయన్ను ఉద్యోగిగా నియమించింది. కానీ మనసు మాత్రం లౌకికపు అలవాట్లను విడువలేక పోయింది. అడిగాను - "మీరున్న స్థితి నాకెంతో బాధగా ఉంది. అన్నట్లు మీ పేరు?"

"భరత్!"

చివరి మారుగా గ్లాసులోని కాఫీ పీల్చుకొని అనుకున్నాను. పాత చరిత్రకు స్మృతి చిహ్నంగా నిలిచిన పేరులాగుంది. "ఇంత వయసులోనూ మీరు ఉద్యోగాల వేట చేస్తున్నారు. ఇంతకు ముందెక్కడైనా చేసి మానుకున్నారా?"

భరత్ మెల్లిగా నవ్వి చెప్పుకుపోయాడు. "ఇంతవరకూ పరిస్థితుల అనుకూలత వల్ల ఉద్యోగ ప్రయత్నం చెయ్యకుండానే జరిగిపోయింది. ఆస్తి అంతా కరిగించి చదివించిన ఇద్దరు కొడుకులూ శాశ్వత నిద్రపోయాక ఈ అవస్థ తప్పని సరైంది. కటిక చీకటిలో మెరిసే వెలుగు కిరణంలా నా కోసం మిగిలిన మనవడి పోషణ కోసమే ఈ వేటంతా!" చెప్పవలసింది చెప్పి నా కళ్ళల్లోకి దీనంగా చూశాడు భరత్.

నేను అన్నాను, "మీ చరిత్ర నన్ను కదిలించింది. మీలోని ఏదో శక్తి నా సానుభూతిని, బాధ్యతగా మార్చివేసింది. శక్తి వంచన లేకుండా సాయం చేస్తాను."

భరత్ గోడకు ఆనించిన కర్ర తీసుకుని వందనాలు చెప్పి గేటు వంక వెళ్లాడు.

భరత్ ఆఫీసులో పెద్ద గుమస్తాగా చేరాక రవంత పని కూడా మరునాటికి మిగిలేది కాదు. తన పని పూర్తి చేసి చేతకాని వాళ్లకు తను చేసి చూపించి చేయించేవాడు. అంతకు ముందంతా కాలేజీ నుంచి వచ్చి గుమస్తాలుగా చేరిన వాళ్లతో చాలా బాధపడ్డాను. ఒక్కరికీ ఇండెంటు ఎలా పూర్తి చేయాలో, రిమైండరు ఎలా రాయాలో, ఖర్చు చేసిన డబ్బు ఖాతాలో ఎలా రాయాలో తెలిసేది కాదు. తప్పు చూపించి ఎలా సర్దుబాటు చేసుకోవాలో చెప్పి నా విశాలమైన ముఖాలను కుదించుకుని కొట్టొచ్చినట్లు చూసి వెళ్లిపోయేవాళ్లు. కానీ భరత్ వచ్చాక మా ఆఫీసు సాంప్రదాయాలన్నీ మారిపోయాయి. ఆఫీసులో పేరుకుపోయిన

## "ఎవరు నువ్వు"



**నువ్వొచ్చావు**
**భావాలు వెల్లువెత్తాయి**
**కవితా దారలు పొంగిపొర్లాయి**
**భాష కోసం పాకులాడాను**
**అక్షరాలు ఆనకట్టలై నిలిచాయి**
**నువ్వొచ్చావు**
**అందాలకు నిర్వచనా లొచ్చాయి**
**గానామృతం ధారయై వెలిసింది**
**కుంచెల కందలేదు నీ అందం**
**సంగీతానికి బంధీ అవలేదు గానం**
**నువ్వొచ్చావు**
**ఋతువులన్నీ వసంతాలైనాయి**
**తరులన్నీ పూవిందు చేస్తున్నాయి.**
**కోకిల గానానికి నెలవు కాలేదు**
**పుసారభాలు గుభాలించలేదు.**
**ఏమిటీ వింత ఎవరు నువ్వు**
**పరస్పర విరుద్ధ భావానివా**
**మనసుని తాకని ప్రేమాన్వితవా?**
**అందీ అందని నువ్వెవరవు**
**ఎందుకిలా నన్ను బాధిస్తావు**
**ఆ! తెలుసుకున్నా నువ్వెవరో**
**నా మనసులోని మంచితనానివి**
**మమతలోని అర్థానివి**
**ప్రేమలోని తీయదనానివి**
**స్నేహంలోనివి స్వచ్ఛదనానివి**
**అందుకే అందుకే నువ్వు**
**ద్వంద్వానికి నిలువు టద్దానివి**
**దరి చేరని కెరటానివి**
**ఊహకందని మానసానివి**
**వృత్తి ప్రవృత్తుల పడుగుపేకవి.**

**- రత్నా మహీధర్**

సోమరితనం పారిపోయిన వేగాన్ని గుర్తు చేసుకుని నాలో నేను నవ్వుకునేవాణ్ణి.

ఉతికిన కోటు వేసుకుని మడతలు వేసిన తలపాగా సరిచేసుకుంటూ ఆఫీసు మెట్లెక్కి వస్తూ గడియారం కొట్టే పదకొండు గంటల శబ్దంలో తన చేతి కర్ర శబ్దం మిళితం చేసి ఆఫీసు వాతావరణానికే మెరుగులు దిద్దేవాడు. ఆఫీసు మేనేజరునైనా నేను వేళ తప్పి వచ్చిన రోజు, పనిలో మునిగి అతుకుల కలంతో రాసుకుపోయే భరత్‌ను క్షమాపణ కోరుకోవాల నిపించేది నా మనసులో.

ఆ దినం పని అయిపోయాక కూడా బద్ధకంగా కూర్చున్నాను నా గదిలో. గుమస్తాలంతా వెళ్లిపోయారు. భరత్ కాగితాలు సర్దుకుంటూ కూర్చున్నాడు తన గదిలో. మరో పావుగంటకు కాన్ఫిడెన్షియల్ ఫైల్సు తిప్పుతున్న నా దగ్గరకు వచ్చి నిల్చున్నాడు. కాగితాల నుంచి దృష్టిని మరల్చి "గుమస్తాలంతా వెళ్లినా మీరింకా వున్నారు. పని కాలేదా? వెళ్లండి పాపం. ఇంకేమైనా ఉంటే రేపు చూసుకోవచ్చు" అన్నాను.

భరత్ తన ముడుతల కోటును సర్దుకొని "పని అయిపోయినట్లే లెండి" అని మళ్లీ కాసేపు నిల్చుని "సరే వెళ్తొస్తాను" అన్నాడు.

పెద్ద గుమస్తా కాస్త దూరమైనా వెళ్లక ముందే పిలిచి "ఏదో అడగాలని వచ్చినట్లున్నారు. అదేమిటో నా చెవిన వేసే వెళ్లండి" అన్నాను.

భరత్ మనసులో నన్ను అడగాలనుకున్న విషయం ఏదో ఉరకలు వేస్తున్నదని ఊహించాను. అతని కళ్ళే ఆ విషయాన్ని స్పష్ట పరచాయి.

నా సౌంజ్ఞ అందుకొని ఫేము కుర్చీలో కూర్చుని, రెండు చేతులూ కణతలకు ఆనించి నా వంక తిరిగాడు. "అది...అదేమంత...పెద్ద విషయం కాదు..." ఆ మాటలు అనడానికి ఎంతో బాధ పడ్డాడు పెద్ద గుమస్తా. గొంతు నుంచి మాట పెగిలి రావడం లేదు. అతని భావాన్ని గ్రహించి "అదేమిటో చెప్పండి భరత్. పెద్దవారు...నా దగ్గర జంకు ఎందుకు? చెప్పండి" అన్నాను. ఈ మారు అతని ముఖం మడతల్లో బిక్కచిక్కిన నవ్వు తెర వెలిసింది.

"పది రూపాయలు ఇవ్వాలి..."


పది రూపాయలు. నాకు చాలా ఆశ్చర్యమేసింది. ఆదేమిటి భరత్ నోరు తెరిచి పది రూపాయలు బదులు అడుగుతున్నాడా? పాపం నెల జీతం నిండుకుంది కామోసు. కానీ డబ్బు అవసరమనుకుంటే వందో, రెండు వందలో అడగొచ్చుగా...పది రూపాయలు?! ఆలోచనలో పడ్డాను.



నేటి ఆధునిక కంప్యూటర్ విధానం వలన నవతరానికీ, పెద్దలకూ సమాచారాన్ని పొందే విషయంలో ఎలాంటి ఢోకా లేదు. ఇబ్బడి ముబ్బడిగా సమాచారం క్షణాల్లో కంప్యూటర్లోనూ, టీవీల్లోనూ ప్రత్యక్షం. కానీ సదరు సమాచారం ఏ మేరకు మనకు, మన సంస్కృతికి ఉపయోగకరంగా ఉంటుందన్నదే ప్రశ్న. ఈ ప్రశ్నకు చెన్నయ్‌లోని 'కృషి మల్టీ మీడియా' వారు చక్కటి జవాబిచ్చారు.

మనం నిర్లక్ష్యం చేస్తున్న విషయాలను 'కృషి' వారు భక్తి శ్రద్ధలతో సి.డి.రామ్‌ల ద్వారా నలుగురికి ఉపయోగపడేలా చేయడం ఎంతైనా అభినందనీయం.

తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహాయ సహకారాలతో ఎన్నో సంవత్సరాల కృషితో 'కృషి మల్టీ మీడియా లాబ్' వారు శ్రీ వేంకటేశ సుప్రభాతం సిడి రామ్‌ను ఆకర్షణీయంగా, అందరికీ అందుబాటులోకి



తెచ్చారు. 70 శ్లోకాలతో కూడుకున్న శ్రీవేంకటేశ్వర సుప్రభాతానికి చక్కని చిత్రాలు చిత్రింపచేసి, వాటికి అర్థాలను కూడా ఇవ్వడం గొప్ప విషయం.

సుప్రభాతం శ్లోకాల అర్థాలను తెలుగులోనే కాకుండా హిందీ, తమిళం, మలయాళం, కన్నడం, గుజరాతీ, మరాఠీ, బెంగాలీ, ఒరియా, ఇంగ్లీషులలో కూడా చదువుకునే అవకాశం కల్పించడం వెనక 'కృషి మల్టీ మీడియా' వారి శ్రమ కనిపిస్తోంది. భారతీయ భాషలలో ఇంతటి గొప్ప కంప్యూటర్ ప్రోగ్రామ్ ఇంతవరకు రాలేదనే చెప్పాలి.

స్వామివారి సుప్రభాతాన్ని వేదపండితులు శ్రీమాన్ అనంతశయనం అయ్యంగార్ మరియు కళానిధి శ్రీమతి ఆర్. వేదవల్లి గానం చేయగా, ప్రముఖ చిత్రకారులతో చక్కటి పెయింటింగ్స్ సన్నివేశాలకు తగ్గట్టు వేశారు. ఈ సిడి రామ్‌లను విసిడి-డివిడిలలో కూడా ప్లే చేసి విని, చూసి ఆనందించవచ్చు. 'కృషి' వారి శ్రీవేంకటేశ సుప్రభాతం శ్రీవారి భక్తులకు వరప్రసాదం.

కృషి మల్టీ మీడియావారి ప్రయత్నం ఎంతైనా ప్రశంసనీయం. - చందు

సిడిలకు :

కృషి మల్టీ మీడియా అండ్ వెబ్ డిజైన్ లాబ్
**44/1, ఐసిఎఫ్ ఈస్ట్ కాలనీ**
**చెన్నై 600 038.**
**టెలిఫోన్ : 044-26268811**
**www.Krishi-mm.com**
**email:Krishi_mm@hotmail.com**
**ధర : రూ. 200/-**

"మీ విషయాలు నా దగ్గర దాయకండి...నేనేం గర్విష్టిని కాను..మీకెంత కావాలో తీసుకు వెళ్లండి..." అన్నాను.


భరత్ నా అభిప్రాయాన్ని మన్నించలేదు కదా! ఆత్మాభిమానంతో కాలిపోతూ నా వంక చూసి అన్నాడు: "మీరిచ్చిన అవకాశాన్ని వినియోగించుకోనందుకు మన్నించండి. బాకీ అడగడం నాకు లేని అలవాటు...ఐనా అంత ఒత్తిడి ఎప్పుడూ రాలేదు...పొంగిపోవడం, క్రుంగిపోవడం తగ్గించుకున్నాక భగవంతుడు నా భారాన్ని చిలికి పలచన చేస్తూనే వున్నాడు..."

భరత్ చెప్పుకుపోయాడు. "అది అడగడానికి నిజంగా నాకు నోరు రావడం లేదు. మీకు గుర్తుందా? నేను ఉద్యోగంలో చేరిన రెండో నెలలో ఎందుకో గాని క్లబ్బు జవాను వస్తే నా దగ్గర పది రూపాయలు బదులు తీసుకున్నారు..."

నాలుక కరుచుకుని జాగ్రత్తగా ఆలోచించాను. తుప్పు పట్టిపోయిన ఒక విషయం చివరకు గుర్తుకొచ్చింది. నిజంగా ఒకసారి భరత్ దగ్గర పదిరూపాయలు బదులు తీసుకుని ఇవ్వలేదు మరచిపోయి.

భరత్ నా ఆలోచనలు చదివినట్లు నా ముఖంలోకి చూసి "గుర్తు వచ్చిందా!... నిజానికి నేను చాలా బాధపడి మీకీ బాధ కలిగించాను. నా పరిస్థితిలో మీకు లెక్కకు రాని పది రూపాయలు వదలలేక అడిగాను..." అన్నాడు.

భరత్ స్థితికి చాలా జాలి వేసింది. పదివేల రూపాయలు జీతం తీస్తూ నేను పది రూపాయలు మరిచిపోయినా, నాలుగు వేల జీతం తీసే పెద్ద గుమస్తా జ్ఞాపకశక్తి నాకు సహజంగా, సమంజసంగా తోచింది. ముసలితనంలోనూ సంసార బాధ తప్పుకోలేక పోతున్నాడు.




భరత్ మాటలు నన్ను క్రుంగదీసినా ఏదో పరమసత్యాన్ని నాకు బోధించాయి. అతని అనుభవం ముందు నా ఆదర్శాలు, ఆశయాలు వంగి క్రుంగిపోయాయి. వాడిపోయిన అతని ముఖంతో పాటు ఆత్మాభిమానం కరిగిపోలేదు. గాలివానల లోంచి, గాయాలతో బయటపడి కూడా భరత్ న్యాయాన్ని పునాదిగా నిలుపుకొని జీవితంలో యథేచ్ఛగా సత్యపరిశీలన చేస్తున్న యోగిలా కనిపించాడు. అందుకే కామోసు భరత్‌ను మరుసటి నెలలో మేనేజరుగా చేయడానికి అతని పర్సనల్ రికార్డు పండి కూర్చున్నది.

మనీపర్సులోని పది రూపాయల నోటు తీసి సాదరంగా నిలుచుని భరత్ అరచేతిలో ఉంచాను. గట్టిగా చెయ్యి మూసుకుని ముఖం మీద స్వేద బిందువులు చిరుగుల కండువాతో తుడుచుకుని చిరునవ్వుతో కృతజ్ఞత తెలిపాడు.

భరత్ వంకర కర్ర ఆధారంగా ఆఫీసు గేటు దాటి ప్రశాంతంగా నడిచి వెళ్లిపోతున్నాడు. దూరమైపోతున్న పెద్ద గుమస్తాను చూస్తూ నేను ఆలోచనల్లో పడిపోయాను. ❋